# విజయవాడ వార్త

# గుండెపోటుతో వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ అకాలమృతి



**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం మాధవరం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డి.రామకృష్ణ గుండెపోటు వల్ల విజయవాడలో కార్డియాలజిస్ట్ డాక్టర్ రమేష్ ఆసుపత్రిలో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎ కొండూరు డిప్యూటీ ఎంపిడివో పి.సుందర్‌లాల్ మంగళవారం ప్రభాతవార్త'కు తెలిపారు. గతంలో విసన్నపేటలో పనిచేస్తూ బదిలీల్లో భాగంగా రామకృష్ణ మాధవరం సచివాలయంలో సుమారు 3 నెలల క్రితం వెల్ఫేర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. రామకృష్ణ అకాల మృతి పట్ల ఎంపిడివో బొజ్జగాని శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపిడివో పి.సుందర్‌లాల్, సిబ్బంది, మండలంలోని గ్రామ పంచాయతీల సచివాలయాల సెక్రటరీలు సిబ్బంది తీవ్ర సంతాపం తెలిపి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడు రామకృష్ణకు భార్య ఒక ఆడ సంతానం ఉన్నారు.









# డ్రగ్స్,గంజాయి రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం : హోం మంత్రి అనిత

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 12,ప్రభాతవార్త:** డ్రగ్స్ సేవించకుండా ఉండటమే కాదు..మన చుట్టు పక్కల సమాచారం తెలిసినా పోలీసులకు అందించాలని రాష్ట్ర హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా పోలీసు యంత్రాంగం అధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర అనే నినాదంతో సైకిల్ ర్యాలీని,సిపి రాజశేఖరబాబు,జిల్లా కలెక్టర్ లక్ష్మీశాల అధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 35 రోజుల పాటు డ్రగ్స్ రహిత సమాజం కోసం ముందుగు వేస్తూ డ్రగ్స్‌పై దండయాత్ర అనే నినాదంతో 510 కిలోమీటర్ల సైకిల్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి సైకిల్ యాత్రను రాష్ట్ర హోం శాఖ మంత్రి వి.అనిత,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు సత్యకుమార్ యాదవ్,డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి ఎన్టీఆర్ జిల్లా పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.నేటి కార్యక్రమానికి కర్త,కర్మ,క్రియ అంతా సిపి రాజశేఖర్‌బాబేనన్నారు. ఎంతో మంది డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ డ్రగ్స్ వల్ల ఎంతమంది తల్లిదండ్రుల ఆవేదన,ఆక్రందనలు,ఆడబిడ్డల మానప్రాణాలు కాపాడటానికి ఈ మహిళా పోలీసులు ముందుకు వచ్చారని,సెలబ్రిటీ అనే పదానికి కొత్త అర్థం తెచ్చిన ఈ ఐదుగురు మహిళా పోలీసులకు తాను శాల్యూట్ చేస్తున్నానన్నారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ డ్రగ్స్‌పై దండయాత్ర..ఒక మంచి కార్యక్రమమన్నారు. అన్యాయం,అరాచకం, నియంతృత్వం సమాజానికి ఎంత నష్టం చేస్తాయో,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తుపదార్ధాలు కూడా అంతే నష్టాన్ని చేస్తాయన్నారు. నేడు డ్రగ్స్ అనేవి ప్రపంచానికే మహమ్మారిగా మారాయని, నేడు డ్రగ్స్‌పై దండయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మహిళా పోలీసులు నేడు 510 కిలోమీటర్ల యాత్ర ద్వారా ప్రజల్లో మార్పు తెస్తున్నారన్నారు. ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మహిళా పోలీసులు ఈ చైతన్య కార్యక్రమంలో కీలకంగా వ్యవహరించడం విశేషం.మత్తు పదార్ధాలకు దూరంగా ఉండండి,రవాణాను నియంత్రించండి అని తెలిపారు. సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలుగా మారి నేడు చాలా మంది యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నామన్నారు. సిఎం చంద్రబాబు,డిజిపి హరీష్‌కుమార్ గుప్తా నేతృత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. సమాజంలో మార్పు తెచ్చే డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండేలా ప్రజల్లో మార్పు తెచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే డ్రగ్స్ రవాణా చేసేవారిని ఎన్‌డిపిఎస్ కింద అనేక మందిని జైలుకు పంపిచామన్నారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రవాణాను నిర్మూలించేలా ప్రజలు సహకారం అందించాలన్నారు. మత్తు పదార్ధాలు రవాణా చేసినా,సేవించినా,అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంచి సమాజం కోసం పోలీసులు చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈగల్ డిజి ఆకె రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ సేవించకుండా చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టాం అన్నారు. మత్తు పదార్ధాల వల్ల అనేక మంది జీవితాలు నాశనం అయ్యాయని,వారు ఆ మత్తులో ఏం చేస్తారో,ఎలా వ్యవహరిస్తారో కూడా తెలియని పరిస్థితి భారతదేశానికి డ్రగ్స్ పంపించి దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నా యన్నారు. ఇలాంటి విషయాలు చాలా మందికి తెలియక డ్రగ్స్‌ను కొనుగోలు చేస్తున్నారన్నారు. దేశానికి,దేహానికి హాని కల్గించే ఈ డ్రగ్స్‌ను అందరూ కలిసికట్టుగా తరిమికొట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ముఖ్యంగా యువత కోసమే ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూడ గంజాయి రవాణా అవుతున్నట్లు పోలీసులు గుర్తించారని, వంద శాతం రవాణాను నిరోధించేలా పోలీసులు యజ్ఞంలా పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్,డాక్టర్ జి.సమరం,డిసిపిలు కృష్ణకాంత్‌పటేల్,షిరీన్ బేగం,కెజివి సరిత,బి.లక్ష్మీనారాయణ,ఎబిటిఎల్ ఉదయరాణి,ఎస్‌విడి ప్రసాద్,ఎడిసిపిలు,ఎసిపిలు,సిఐలు,సిబ్బంది,సుమారు 10వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా ర్యాలీ

**తిరువూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ డ్రగ్స్‌పై దండయాత్రలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన 510 కిలోమీటర్ల డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ యాత్రకు సంఘీభావంగా తిరువూరు పోలీస్ స్టేషన్ నుండి బోసుబోమ్మ సెంటర్ వరకు పోలీసులు మరియు విద్యార్థులు ప్లే కార్డులతో ర్యాలీ చేపట్టారు. ఈ సైకిల్ యాత్ర జిల్లాలోని యాత్ర చేయడం ఒక వినూత్నం అయింది. డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ యాత్ర డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని నినాదాలు చేశారు. యువత డ్రగ్స్ మత్తుకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమాజం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.



అన్ని మండలాల్లో పర్యటించి యువతను చైతన్యం చేయటానికి దోహదపడుతుంది. ఈ సైకిల్ యాత్ర హోం మంత్రి అనిత విజయవాడ కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు సాయంత్రం ప్రారంభించారు. మహిళా పోలీసులు ఈ సైకిల్ డ్రగ్స్‌పై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.గిరిబాబు ఎస్సైలు వైవీ శాతకర్ణి, కె.రాజు, జి.గౌరేశ్వరి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 5దు రోజుల పని దినాలపై బ్యాంకు యూనియన్ల సమ్మె

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :** కెనరా బ్యాంక్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి మరియు ఏఐబీఓసీ సీనియర్ వైస్



ప్రెసిడెంట్ అయిన కె.రవి కుమార్, విజయవాడ ధరణా చౌక్ వద్ద యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్లు ఇచ్చిన సమ్మె పిలుపులో చురుకుగా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, బ్యాంకింగ్ వర్గానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన దీర్ఘకాలిక హామీ అయిన 5రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో బ్యాంకర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని, బ్యాంకింగ్ రంగం దేశ ఆర్థిక వ్యవస్థలో మూడవ అతిపెద్ద సహాయక రంగంగా ఎదిగిందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకర్ల నిరంతర కృషి మరియు పొడిగిన పని గంటలను గుర్తించి, 5రోజుల బ్యాంకింగ్ అమలు చేయడం ద్వారా పని-జీవిత సమతుల్యత సాధించడంతో పాటు బ్యాంకింగ్ రంగంలో నిరంతర సమర్థతను నిలుపుకోవడానికి ఇది న్యాయసమ్మతమైన మరియు ప్రగతిశీల చర్యగా ఉంటుందని ఆయన అన్నారు.

# హజరత్ ఖాదర్‌వలీ బాబా ఉర్సు మహోత్సవాలకు వెళ్లిన ఖాజాబాబా భక్త బృందం

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** హుజూర్ హజరత్ సిరాజుస్సాలకీన్ ఉమ్దతుల్ కామిలీన్ ఆఫ్ జలుల్ ఆరిఫ్‌న్ సర్కార్ ఖరుబె ఆలమీన్ సయ్యదన షహింషా బాబా ఖాదర్ షా మధ్యాహ్నం బయలుదేరివెళ్లారు. ఈ సందర్భంగా అతావుల్లా బాబా దర్బార్ అండ్ దర్గా నుండి విజయనగరంలో జరిగే హజరత్ ఖాదర్ వలీబాబా దర్బార్ అండ్ దర్గాకు సందల్ చాదర్ ఈదర్



ఖాదర్ ఔలియా విజయనగరం (ర.అ) వారి ఈ నెల 29 30 31 తేదీల్లో జరిగే 67వ ఉర్స్ మహోత్సవాలను పురస్కరించుకొని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు అలుపెరుగని అన్నదాత నఖీబుల్ ఔలియా హజరత్ అతావుల్లా బాబా బొగ్గాది బాబా దర్బార్ అండ్ దర్గా వారి దివ్య ఆశీస్సులతో బాబా ఆధ్యాత్మిక వారసుడు ఎఎంటికె దర్బార్ పీఠాధిపతి పీర్జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వారు భక్తులతో విజయనగరంకు మంగళవారం సమర్పించడానికి వెంట తీసుకునివెళ్లారు. విజయనగరం దర్గా అండ్ దర్బార్ ముతవల్లి డాక్టర్ ఖలీల్ బాబు అహ్మద్‌బాబుల ఆధ్వర్యంలో 3 రోజుల పాటు ఘనంగా జరిగే 2 67వ ఉర్స్ మహోత్సవాలకు భారతదేశం నలుమూలల నుండి బాబా వారి భక్తులు కులమతాలకతీతంగా వేలాది మంది అక్కడ లంగర్ షరీఫ్‌లో పాల్గొని బాబా వార్ల కృపకు పాత్రులవుతారు. చీమలపాడులో జాఫర్ సాదిఖ్, బొగ్గాది, తాజ్ ఖాదర్ బాబు పాల్గొని వీడ్కోలు పలికారు.

# వరల్డ్ ఏఐ గవర్నరన్స్ ఫౌండేషన్ సలహాదారుగా చందు సాంబశివరావు

**గుంటూరు విద్య జనవరి 27 ప్రభాతవార్త :** వరల్డ్ ఏఐ గవర్నెన్స్ ఫౌండేషన్ సలహా దారులుగా చంద సాంబశివరావు నియమితు లయ్యారు. ఈ సందర్భంగా హిందూ ఫార్మసీ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించి ఏఐ పై మాట్లాడారు. భారతదేశముతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణ అభివృద్ధికి, దుర్వినియోగ నియంత్రణకు వరల్డ్ ఏఐ గవర్న రన్స్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆ సంస్థ సలహాదారు చందు సాంబశివరావు, మీట్‌ది ప్రెస్‌లో అడ్వకేట్, హిందూ పార్వతి కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూడి రంగరాజు తో కలిసి వెల్లడించారు.. వరల్డ్ ఏఐ గవర్నరైమ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ ఉమాంగ్ మెహతా, ప్రెసిడెంట్ గుండాల నాగరాజు నుండి నియామక పత్రం పొందారు. ఈ సందర్భంగా చందు సాంబశివరావు ,జూపూడి రంగరాజు మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణలు వేగవంత`మయ్యాయి. అన్నారు. మానవాళికి ముప్పు లేకుండా నియంత్రించే దిశగా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. దేశంలో, ప్రపంచవ్యాప్తంగాఏ ఐ అభివృద్ధికి, నియంత్రణకు భారత దేశమే నాయకత్వం వహించడం, తమ అందరికీ గర్వకారణ మన్నారు. ముంబై కేంద్రంగా ఫౌండేషన్, దేశంలోని ప్రభుత్వాలకు, నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌కు ,ఐటి తదితర కంపెనీలకు ,సైబర్ క్రైమ్ నియంత్రణకు, విద్యాసంస్థల్లో ఏఐ వినియోగానికి, శిక్షణకు అలాగే బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, వైద్య ,న్యాయ, అంతరిక్ష రంగాల్లో విస్తరణకు వివిధ రంగాల నిపుణులతో కూడిన ఫౌండేషన్ భాగస్వామ్యం వహిస్తుందన్నారు. అలాగే ఇందుకు అవసరమైన కార్యాచరణను సమగ్రంగా సేకరిస్తుంది అన్నారు. దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తృత అభివృద్ధికి,నూతన అన్వేషణలకు మార్గదర్శ కత్వం వహిస్తుందన్నారు. అలాగే ఏఐ నియంత్రణ కు, దుష్ఫలితాలు లేకుండా మానవాళికి ముప్పు లేకుండా చూసేందుకు పార్లమెంటులో చట్టం రూపొందించే దిశగా ప్రభుత్వాలకు ఫీడ్బ్యాక్ అందిస్తుందన్నారు. అలాగే ఇతర దేశాలకు ఫీడ్బ్యాక్ అందిస్తుందన్నారు. ఇప్పటికే యూరోపియన్ యూనియన్ లో పటిష్టమైన చట్టాలను చేసి,ఏ ఐ వినియోగంతో సమాజానికి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అమెరికాలో మాత్రం నియంత్ర ణకు కట్టుడి చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. దేశంలో అన్ని రంగాల్లో ఏ ఐవిస్తరించి, శాస్త్ర సాంకేతిక సమాచారాన్నిక్రోడీకరించి ప్రజలకు సత్వర సేవలు అందించే దిశగా ఫౌండేషన్ పురోగతి సాగిస్తుందని చందు సాంబశివరావు, జూపూడి రంగ రాజు వివరించారు. పేద, మధ్యతరగతి ,ఉన్నత వర్గాలకు ఎటువంటి ఆర్థిక, ఇతర నష్టాలు,మోసాలు వాటిల్లకుండా చూడడమే నియంత్రించడమే తమ ఫౌండేషన్ లక్ష్యమని వారు వివరించారు. అందుకు ఫౌండేషన్ లో దేశంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులను భాగస్వాములుగా ఉంచి ఫౌండేషన్ను పురోగమింప చేస్తున్నామని సాంబశివరావు, రంగరాజు వెల్లడించారు.

# గురుకుల విద్యాలయంలో ప్రవేశ దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపాల్ కె సిద్దయ్య



**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎపి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఈ నెల 20 నుండి ఫిబ్రవరి 19 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎపిఎస్ డబ్లుఆర్‌ఐఇఎస్ కార్యదర్శి ప్రసన్న కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారని ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బిఆరన అంబేద్కర్ పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి సీట్ల ప్రదేశం కొరకు అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ప్రదేశాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సిద్దయ్య తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు అర్హులైన విద్యార్ధుల దరఖాస్తు చేసుకోవాలని కెఆర్‌పాలెం గురుకుల పాఠశాల / కళాశాల ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య కోరారు.

# రామచంద్రాపురం జడ్పీ హైస్కూల్లో ఫేర్‌వెల్ డే వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం జడ్పీ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తేవాలని కృష్ణారెడ్డి, రోజారాని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించి ప్రథమ స్థానం ద్వితీయ స్థానం





మంగళవారం ఫేర్‌వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్ మండల టిడిపి మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు పాల్గొని మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఎక్కువ మంది పరీక్షల్లో పాసై హైస్కూల్‌కు గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయినీ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతి అందచేయనున్నట్లు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులకు హైస్కూల్లో లంచ్ ఏర్పాటు చేశారు. 9వ తరగతి విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.

# భద్రత ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు ఎస్పీ

**గుంటూరు క్రైమ్, జనవరి27,ప్రభాతవార్త:** మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరైన సందర్భంలో ఏర్పాటు చేసిన భద్రతా బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా పరిశీలించారు.పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చే ప్రజలు, వీఐపీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్,పార్కింగ్ ఏర్పాట్లు సమర్థంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. వాహనాలను కేటాయించిన ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్ క్లియర్ చేయడంలో జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.కార్యక్రమానికి వచ్చే ప్రతీ వ్యక్తిని పూర్తిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే అనుమతించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా సిబ్బందికి సూచించారు. కార్యక్రమం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే విధులు నిర్వర్తిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవికుమార్, నార్త్ డీఎస్పీ మురళీ కృష్ణ, ఎస్బీ డీఎస్పీ గొట్టిపాటి శ్రీనివాసులు, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, సహా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# వివిధ బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో ఖాతాదారుల వెతలు

**ఎ కొండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలోని తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో శని ఆది సోమ వారాలు వివిధ బ్యాంకులకు వరుస సెలవులతో పాటు కంభంపాడు చీమలపాడు తదితర గ్రామాల్లో బ్యాంక్ కష్టమర్లు రైతులు వినియోగదారులు వివిధ అవసరాల కోసం నగదు దొరక్క నానా తంటాలు పడ్డారు. బ్యాంక్ ఉద్యోగుల 5 రోజుల పినిదినాల డిమాండ్‌ను







మంగళవారం 5 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ వివిధ బ్యాంక్‌ల ఉద్యోగులు మంగళవారం బ్యాంకులు తెరవకుండా సమ్మె నిర్వహించి మూతవేయడంతో గత 4 రోజుల నుండి వివిధ రకాల బ్యాంక్ సేవలు లేక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎ కొండూరు, కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి బ్యాంక్ ఉద్యోగుల సమ్మె విరమించి విధుల్లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకుని తమ కష్టాలు తొలగించాలని మండల ప్రాంత ప్రజలు ఖాతాదారులు వినియోగదారులు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

# రెవిన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

**గుంటూరు వెస్ట్, జనవరి 27, ప్రభాతవార్త:** రెవిన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఐ.వి.ఆర్.ఎస్, మ్యుటేషన్, రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ తదితర అంశాలపై మంగళవారం జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ.వి.ఆర్.ఎస్ తదితర పద్ధతులు ద్వారా ప్రజా స్పందనను ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి సమస్యలు పరిష్కారం చేసినపుడు మాత్రమే ప్రజల నమ్మకం పెరుగుతుందన్నారు. మ్యుటేషన్ వంటి అంశాలను త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమ తెదేపా కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్

**గుంటూరు వెస్ట్, జనవరి 27,ప్రభాతవార్త:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం వికాస్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ట్రాన్స్‌జెండర్లకు ఉపాధిని కల్పించటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మహిళల కోసం ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, ప్రతి నెల మొదటి మంగళవారం మరియు చివరి మంగళవారం మహిళా గ్రీవెన్స్‌తో పాటు హెల్త్ క్యాంప్ కూడా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గత నాలుగు నెలలుగా ఈ కార్యక్రమం కొనసాగుతూ, వచ్చిన సమస్యల్లో 80-90 శాతం వరకు పరిష్కారం అందించామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గ్రీవెన్స్‌లో చిట్టీ పాటల మోసాలు, గంజాయి వినియోగం, ఈవ్‌టీజింగ్, వీధి దీపాలు, కాంపౌండ్ వాల్ సమస్యలు వంటి పలు అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ముఖ్యంగా వికలాంగుల కాలనీలో చోటుచేసుకున్న ఘటనపై స్పందిస్తూ, ఈ సమస్యను ఎస్పీ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ CHANGE OF SURNAME I, NSMBURI VANI (Old Name) W/O. NAMBURI NAGA VENKATESH, Resident of Door No.58-5-38, Ranga Rao Street,Patamata, VIJAYAWADA-10,A.P. I have changed my surname as NAMBURI. Here after my name is known as NAMBURI VANI(New Name) (Ro.No. 40430)

★ CHANGE OF SURNAME I, NSMBURI NAGA VENKATESH (Old Name) S/o. NAMBURI SATYANARAYANA, Door No.58-5-38, Ranga Rao Street, Patamata, VIJAYAWADA-10,A.P. I have changed my surname as NAMBURI. Here after my name is known as NAMBURI NAGA VENKATESH(New Name) (Ro.No. 40431)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ఘనంగా ఎస్పీ నాగబాబు శైలజ దంపతులకు సత్కారం

**పెదనందిపాడు జనవరి 27 (ప్రభాతవార్త)** పెదనందిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ వార్షి కోత్సవ సందర్భంగా మంగళవారం పాఠశాలలో చిన్నారులతో ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన అప్నా జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థు లు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం లో ఈనాడు అత్యున్నత స్థాయిలో ఉన్న ఈ పాఠశాల పూర్వ విద్యార్థి ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గుమ్మడి నాగబాబు శైలజ దంపతులను అప్నా అసోసియేషన్ సభ్యులు 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అత్యంత ఘనంగా సత్కరించారు. అప్నా జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. చెన్నుపాటి కోదండ రామయ్య. సంఘ సభ్యులు గుమ్మడి నాగబాబుకు లైఫ్ టైం హెచ్యుమెంట్ అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 108 సంవత్సరాల క్రితం పెదనందిపాడు లో ముందుచూపుతో 15 ఎకరాలు పైగా స్థలాన్ని సేకరించిన నాటి దివంగత విద్యాదాత కరణం చిన్నయ్య మనవడు కరణం రాజా (యు.ఎస్.ఎ) మాట్లాడుతూ పలు రాష్ట్రాల్లో అధికార పూర్వకంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అప్నా అసోసియేషన్ అధ్యక్షు లు డాక్టర్ కోదండరామయ్య సేవలు ప్రశంసనీయ మన్నారు. వారి నేతృత్వంలో పాఠశాల పురోగతి సాధిస్తుందటంలో సందేహం లేదన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగా లక్ష రూపాయలు అందజేస్తున్న అన్నారు. అప్నా సంఘ సభ్యులు రావి శివరామకృష్ణయ్య. శ్రీ శాప్ మాజీ చైర్మన్ పోలేని అంకమ్మ చౌదరి లు మాట్లాడుతూ సన్మాన గ్రహీత గుమ్మడినాగబాబు. వ్యవసాయంపై ఆధార పడే రైతు కుటుంబంలో జన్మించి. చిన్నతనం నుండే ఈ పాఠశాలను దైవంగా భావించి. ఉపాధ్యాయుల బోధించే పాఠాలను స్ఫూర్తిగా తీసుకొని. కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల కు మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ రమేష్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాఠశాల పూర్వ విద్యార్థి పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు. సిరి కోల్డ్ స్టోరేజ్ అధినేత నూతి నాగేశ్వరరావు. పాఠశాల అభివృద్ధి కమిటీ అప్నాసభ్యులు. గుంటుపల్లి అప్పారావు. వెల్లంకి శివరామ ప్రసాద్. మక్కెన జవహర్ రాణి. షేక్ సలీం. మల్లంపాటి అమ్మయ్య. వెల్లంకి శ్రీనివాసరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు. వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్ రావు. విద్యా కమిటీ చైర్మన్ సుమతి. సర్పంచ్ దాసరి పద్మారావు. విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రయ్య. తదితరులు పాల్గొని గా సన్మాన గ్రహీత ఎస్పీ గుమ్మడి నాగబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గుర్తించుకోవాల్సిన విషయం చదివే ఉన్నతికి ప్రగతికి మార్గమని. తాను కష్టపడి చదువుకోవటం వల్లే ఆనాడు సౌత్ ఇండియా టాపర్ గా నిలిచి జీవిత లక్ష్యాన్ని నెరవేర్చుకోగలిగానని ప్రతి విద్యార్థి చదువుకునే స్ఫూర్తిగా తీసుకొని జీవితాన్ని ప్రగతి మార్గంలో నడుపుకోవాలన్నారు. తన సర్వీసులో సన్మానాలకు ఒప్పుకునే వాడిని కాదని. తన జన్మస్థలమైన పెదనందిపాడు ప్రముఖులు కోరికపై కాదనలేక తను ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నారు. తనకు ఇంత గౌరవాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాఠశాల అభివృద్ధికి తన తోటి విద్యార్థులతో కలిపి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు.

# అధికారులు కేటాయించిన విధులలో అంకితభావంతో పనిచేయాలి : కమిషనర్



**గుంటూరు కార్పొరేషన్, జనవరి27,(ప్రభాతవార్త):** గుంటూరు కార్పొరేషన్ లో అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన విధులలో అంకితభావంతో పనిచేయాలని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ హెచ్చరికలు జారీ చేశారు. సమగ్ర అవగాహన లేకుండా విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ విధులలో నిర్లక్ష్యంగా, అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న ఇరువురు అధికారులు, కళ్యాణ మండపాల కేర్ టెకర్ మొత్తం ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ కే. మయూర్ అశోక్ మంగళవారం పాత గుంటూరు, యాదవ బజార్, బాలాజీ నగర్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి అధికారుల పనితీరుపై ప్రశ్నించారు. కేటాయించిన విధుల పట్ల అంకితభావం లేకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఇన్ చార్జ్ ఏఈ అప్పలనాయుడు, ఆర్ ఐ ఫయాజ్, కళ్యాణ మండపాల కేర్ టేకర్ వీర్రాజులకు షాకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాగునీటి పైపులైన్లు, డ్రైనేజీ పైప్ లైన్లు సమాంతరంగా ఉండటానికి వీల్లేదని స్పష్టం చేశారు. పాత గుంటూరు ప్రాంతంలో జరుగుతున్న యూజీడి పైప్లైన్ పనులు పరిశీలించి తాగునీటి పైపులై ఇతర వివరాలు పై స్థానిక ఏ ఈ ని ప్రశ్నించడంతో స్పష్టమైన వివరాలు వెల్లడించకపోగా అవగాహన లోపంతో సమాధానం చెప్పడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివరాలను తనకు అందించాలని డి ఈఈ కళ్యాణరావును ఆదేశించారు. నగరంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఏఈలు, ఎమినిటీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. యాదవ బజార్ లోని జి ఎం సి కి చెందిన కళ్యాణ మండపానికి సంబంధించి ఆదాయ, వ్యాయా వివరాలపై అవగాహన లేని ఆర్ఐకి, మండపం అద్దెలు నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా ఉన్న కేర్ టేకర్ కు షోకాస్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్ చల్లా ఓబులేష్ కు ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ విభాగం ఆర్ ఐ లు, సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు నూరు శాతం పన్ను వసూలు చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అండర్, అన్ అసెస్మెంట్లకు సంబంధించి అడ్మిన్, ఆర్ ఐ లు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనులపై అసంతృప్తి వ్యక్తం చేసి ప్రజారోగ్య విభాగం అధికారులు, కార్యదర్శులు పిన్ పాయింట్ ప్రోగ్రాం అమలు చేయాలని ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. నగరంలో రోడ్లపై తిరిగే ఆవులను గోశాలకు తరలించాలని సూచించారు. ఈ పర్యటనలో ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డి ఈ కళ్యాణ రావు, ఆర్ వో సాదిక్ భాష, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలపై మంచు దుప్పటి

## ఉదయం 9 గంటలైనా వీడని మంచు తెరలు

**వట్టిచెరుకూరు, జనవరి 27,ప్రభాతవార్త :** మండలంలోని గ్రామీణ ప్రాంతాలను మంగళవారం మంచు దట్టంగా కమ్మేసింది.



అర్ధరాత్రి దాటిన తరువాత నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు పొగమంచు కురిసింది. దీనికితోడు చలిగాలులు వీచడంతో గ్రామీణులు గజగజ వణికిపోయారు. విజిబిలిటీ 150 మీటర్ల కన్నా తక్కువ వుండడంతో వాహనదారులు హెడ్ లైట్లు వేసుకుని నెమ్మదిగా రాకపోకలు సాగించారు. మంచు విపరీతంగా పడడంతో వ్యవసాయ పనులు ఆలస్యంగా మొదలు పెట్టాల్సి వచ్చిందని రైతులు చెబుతున్నారు. ఉదయం 9 గంటలైనా సూర్యుడు కనబడలేదు. దీనితో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. చలి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లైట్లు వేసుకొని ప్రయాణించాల్సి వచ్చింది. పాదాచారులకు ముందున్న మనుషులు కనబడలేని పరిస్థితి కనిపించింది. పిల్లలు, వృద్దులు చలితో వణికిపోయారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# సుమేధలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**గుంటూరు విద్య జనవరి 27 ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్



రెడ్డి జెండా ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. భగత్ సింగ్, మహాత్మా గాంధీ, నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ప్రముఖ నాయకుల గురించి విద్యార్థులకు ఎన్నో విషయాలను తెలియజేశారు. విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలను ఆలపించి సబికులను అలరించారు. దేశభక్తి ఉప్పొంగేలా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రిన్సిపాల్ కే రాంబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతలను నిర్వర్తించాలి : డాక్టర్ సేవకుమార్

**గుంటూరు వెస్ట్, జనవరి 27,ప్రభాతవార్త:** ప్రతి భారతీయ పౌరుడు వృత్తిపర ,కుటుంబ పర బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను కూడా తప్పనిసరిగా నిర్వర్తించాలని ,అప్పుడే దేశం బాగుంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్



గుంటూరు శాఖ అధ్యక్షులు, డాక్టర్ టి .సేవ కుమార్ అన్నారు. సోమవారం ఉదయం ఐఎంఏ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో జీఎంఎ భవనంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. నేటి సమాజంలో ఆర్థిక ,సామాజిక అసమానతలు బాగా పెరిగిపోతున్నాయని ,ఈ అసమానతలు ప్రజాస్వామ్యానికి ఎంత మాత్రం మంచిది కాదన్నారు. పరిపాలనలో రాజ్యాంగ అమలుకు, ప్రజాస్వామ్య మనుగడకు ఓటరే పునాది అని, ఎన్నికల సమయంలో ప్రతి ఓటరు కులం ,మతం, పార్టీ ,డబ్బు ,మద్యం వంటి ప్రలోభాలకు లొంగకుండా నిస్వార్థంగా ఆలోచించి, బాధ్యతాయుతంగా చట్టసభలకు పంపే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జీఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి సంజయ్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమయోధుల పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రజాస్వామ్యాన్ని , స్వతంత్ర పాలనకు ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు గౌరవించి, ఆచరించి స్వేచ్ఛయుత జీవనాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ కిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వయం క్రమశిక్షణతో సామాజిక బాధ్యతలలో భాగస్వాములు కావాలన్నారు. అప్పుడే దేశంలో సుపరిపాలన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బి. సాయికృష్ణ, జీఎంఎ కార్యదర్శి డాక్టర్ జి .రాజేష్ సీనియర్ వైద్యులు డాక్టర్ కె .సురేష్ కుమార్ ,డాక్టర్ బి .బి. అప్పారావు, డాక్టర్ కె .కృష్ణమూర్తి ,డాక్టర్ ఎల్. మోహన్ భాస్కర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల తరపున మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు దేగల ప్రభాకర్

**గుంటూరు వెస్ట్, జనవరి 27,ప్రభాతవార్త:** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లిందో అని చెప్పటానికి నిదర్శనం 2024లో కూటమి విజయం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు. తాత ఇచ్చిన స్ఫూర్తి తండ్రి నుంచి అలవర్చుకున్న పట్టుదల రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు, యువత గళంగా మారి రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా



లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మొదలై నేటితో మూడు సంవత్సరాలు రాష్ట్ర ప్రజల తరపున మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలిపారు. కుప్పంలో మొదలై రాష్ట్రంలో పెను సంచలనం!అవరోధాలు..అడ్డంకుల్ని అధిగమించి.. మొక్కవోని ధైర్యంతో జనంలోకి తన యువగళం పాదయాత్రకు మంత్రి నారా లోకేష్ 2023 జనవరి 27న తన తండ్రి, సిఎం చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం అయిన కుప్పం నుంచే శ్రీకారం చుట్టారన్నారు. మొక్కవోని ధైర్యంతో మంత్రి లోకేష్ జనంలో వెళ్లి వారి సాదక బాధలు అడిగి తెలుసుకుంటూ దుకుసాగారు. ఎక్కడికక్కడ పార్టీ శ్రేణులు, కార్యకర్తలతో సమావేశమై వారిలో నూతనోత్సాహం తెచ్చారు. పేదరికం లేని రాష్ట్రం కోసమే తాను పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఏది ఏమైనా మంత్రి నారా లోకేష్ నాటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని అకుంఠిత దీక్షతో చేపట్టిన యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి వైసీపీ విధ్వంస, అరాచక పాలనకి చరమగీతం పాడిందన్నారు.

# పూర్తి అధ్వానంగా మారిన ముట్లూరు-వట్టిచెరుకూరు ప్రధాన రహదారి

**వట్టిచెరుకూరు, జనవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని ముట్లూరు నుండి వట్టిచెరుకూరు వెళ్లే మండల పరిషత్ ప్రధాన రహదారి ఇది. చేబ్రోలు, ముట్లూరు, కోవెలమూడి, కాకుమాను మండలంలోని చినలింగాయపాలెం, కొల్లిమర్ల, తదితర గ్రామాలనుండి మండల కేంద్రం వట్టిచెరుకూరు వచ్చేందుకు ఇదే ప్రధాన రహదారి. ప్రస్తుతం ఈ రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని వాహన చోదకులు తెలుపుతున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం పార్టీ నేతలు అది చేస్తాం ఇది చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి, మా పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే తప్పకుండా ఎలాంటి రహదారులన్నింటినీ బాగుచేస్తామని హామీ ఇవ్వటమే జరుగుతుందని కానీ, గెలిచిన తరువాత ఇలాంటి రహదారుల వైపు కన్నెత్తి చూసిన నాయకుడే ఉండడని ప్రయాణికులు, వాహన చోదకులు, ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలంలో ఈ రహదారిలో వెళ్లాలంటే వాహన చోదకులకు, పాదాచారులకు నడుములు విరుగుతున్నాయని, మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారని చెప్తున్నారు. మండల అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేసే కార్యాలయాలు ఉన్నా చిన్నపాటి పనులు పూర్తిచేయలేక పోవడం దురదృష్టకరమని మండల ప్రజలు అంటున్నారు. అధికారులు వాహనాలపై వెళుతూ ఈ రహదారి పరిస్థితిని చూసుకుంటూ పోతున్నారే తప్పా సమస్యను పరిష్కరించలేకపోతున్నారని ఆవేదన చెందు తున్నారు. రోడ్డు అధ్వానంగా ఉండి చిన్నపాటి వర్షానికి కూడా వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. రోడ్డుపై వెళ్తున్న అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరం. వేసవికాలంలో వాహనాలు వెళ్తుంటే రోడ్డుపై లేచే దుమ్ముకు వెనక వెళ్లే వాహనదారుల కళ్ళు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముట్లూరు నుండి 5 కిలోమీటర్లు పొడవునా వట్టచెరుకూరు వరకు ఈ రహదారి ఉంది. నిత్యం వేలాది మంది పాదా చారులు రాకపోకలు సాగిస్తుంటారు. వందల సంఖ్యలో పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రైవేట్ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. ఈ రహదారి బాగుకు వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలుపుతున్నారు. అంతకుముందు టిడిపి ప్రభుత్వంలో మంత్రి పదవి నిర్వహించిన రావెల కిషోర్ బాబు ఈ రహదారిని ప్రభుత్వం నిధులతో బాగు చేయించాడని, అప్పటినుండి ఇప్పటివరకు ఈ రహదారి బాగోగులను పట్టించుకున్న నాధుడే లేదని ప్రయాణికులు వాపోతున్నారు. గత ఏడాది ఈ రహదారి



నిర్మాణం కోసం ప్రభుత్వా ధికారులు టెండర్లు నిర్వహించి రూ. 3కోట్లు కేటాయించారు. ఈ రహదారి బాగుకు ప్రభుత్వం కేటాయించిన మూడు కోట్ల రూపాయల నిధులు చాలవని గుత్తేదారులు ఎవరు ముందుకు రాలేదు. ఇలా రెండుసార్లు టెండర్రింగ్ జరిగిన నష్టం జరిగిద్దనే భయంతో గుత్తేదారులు టెండర్ లో పాల్గొనలేదు. 2014 నుండి ఇప్పటివరకు ఈ రహదారి పూర్తిగా అధ్వానంగా మారి ప్రయాణికులు నరకం చూస్తున్నారు. వర్షం వస్తే మరింత ప్రమాదకరంగా మారుతుందని, ప్రతి పది గజాలకు ఒక గుంత ఏర్పడి పెద్ద గులక రాళ్ళు పైకి లేచి, తారు కొట్టుకుపోయి ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని వాహన చోదకులు ఆవేదనతో పాటు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మాసంలో జరిగిన సంక్రాంతి పండుగ నాటికి రహదారులన్నీ రూపురేఖలు మారాలని ఆ దిశగా తక్షణ పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అయినా అధికారుల్లోను, పాలకుల్లోను ఎలాంటి స్పందన లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఈ రహదారికి నిర్మాణ పనులు చేపట్టాలని మండల ప్రజానీకం కోరుతుంది.

# చెస్‌లో స్టెమ్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య జనవరి 27 ప్రభాతవార్త :** గుంటూరు విద్యానగర్లోని స్టెమ్ స్కూల్ విద్యార్థులు చెస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. పొన్నూరు చెస్ అకాడమీ లైన్స్ క్లబ్ ఆఫ్ పొన్నూరు



వారు నిర్వహించిన ఈ పోటీలలో అండర్ 9 కేటగిరీలో ఆర్. రోహిత్, కె. శ్రీరామ్, కె వి ఎస్ స్కందన్ లు పోటీలో గెలిచి ట్రోఫీతో పాటు నగదు బహుమతిని సొంతం చేసుకున్నారు. జె .ధృవ్, ఎం కౌశిక్ లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటూ పాల్గొనినందుకు సర్టిఫికెట్స్ మెడల్స్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్టెమ్ స్కూల్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ జ్యోతి రాజు విద్యార్థుల ప్రతిభను ప్రసంశిస్తూ వారిని హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బలహీనుల ఆశల కాంతి భారత రాజ్యాంగం

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త:** బలహీనుల ఆశల కాంతి భారత రాజ్యాంగం అని, 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం మన దేశాన్ని ప్రజాస్వామ్యతముగా, సామాజిక న్యాయం, సమానత్వం, మత స్వాతంత్రం ఆధారాలపై నిలబెట్టిందని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ అన్నారు. స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో ఏసుబాబు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల కృషి ద్వారా రూపొందించబడిన భారత రాజ్యాంగం లక్షలాదిమంది బలహీనులకు ఆశల కాంతిగా మారిందని అన్నారు . భారత ప్రజలకు రాజ్యాంగం రక్షణ కవచమని ఆయన పేర్కొన్నారు .ఇప్పటికీ కుల వ్యవస్థ ఆర్థిక అసమానతలు మహిళలపై అత్యాచారాలు రైతుల సంక్షోభం నిరుద్యోగ సమస్యలు మన సమాజాన్ని వేధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన అవకాశాలు గౌరవం కల్పించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలు పై ఉందన్నారు. ఈ సమస్యల పరిష్కరించడంలో ఆయా ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు .గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సభలు రాజ్యాంగ విలువలపై చర్చలు నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగ విలువ రక్షించడానికి అసమానతలు తొలగించడానికి అందరూ కలిసి కట్టుగా నడవాల్సిన అవసరం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అనకాడమీ సెంటర్లో మువ్వన్నెల జెండా రెపరెపలు

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త :** స్థానిక గోరంట్ల అనకాడమీ సెంటర్, దిశా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ భావాన్ని పెంపొందింప చేసే



దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, జాతీయ జెండాకు ఘనంగా జేజేలు పలికారు. అనకాడమీ సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులు తిరంగా యాత్రను నగర వీధుల్లో తిరుగుతూ ఈ దేశం కోసం, ఈ స్వేచ్ఛ స్వాతంత్రాలనుకు కారకులైన దేశ నాయకులను కీర్తిస్తూ, వారి ఆశయాలను తెలియపరుస్తూ, అవి మనం పాటించినట్లయితేనే వారికి ఘనమైన నివాళిని అర్పించడం జరుగుతుందని దిశ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కొమ్మినేని వెంకటేష్ తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఎవరైతే దేశభక్తిని పెంపొందించుకుని ఉంటారో వాళ్లు దేశ సేవకై ఎల్లప్పుడూ పరితపిస్తూ ఉంటారు. కాబట్టి అలాంటి వాటిని జాతీయతా భావాన్ని జాతీయ సమగ్రతను సమైక్యతను మీరందరూ అలవర్చుకుంటారని ఆశిస్తున్నట్టు వెంకటేష్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగు సభల సమన్వయకర్త డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లుకు కృతజ్ఞంజలి పేరుతో పురస్కారం

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త :** ఇటీవల గుంటూరులో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూడవ వ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగాయి. ఈ సభలు విజయవంతం కావడానికి సమన్వయకర్తల కృషి ఎంతగానో ఉంది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు గుంటూరు భారతీయ విద్యా భవన్లో సమన్వయ కర్తలకు కృతజ్ఞంజలి పేరుతో సత్కారాలు గావించారు. ఏపీ అధికారభాష కమిషన్



పూర్వపు రాష్ట్ర సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కృతజ్ఞంజలి కార్యక్రమంలో డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు కు జ్ఞాపిక, ప్రశంసా పత్రము ను అందించి శాలువాలతో సత్కరించారు. ఆంధ్ర ప్రదేశ్ పూర్వపు తాత్కాలిక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆకుల వెంకట శేష సాయి చేతులమీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సభల సమన్వయకర్త రామచంద్రరాజు, సుధాకర్ నాయుడు, ఎస్ వి ఎస్ లక్ష్మీనారాయణ, మేకల రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యుని సేవలకు జిజిహెచ్ సూపర్డెంట్ ప్రశంసలు

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ వైద్యశాల గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ నాగూర్ బాషా ప్రభుత్వ ఆసుపత్రి అంటే పరిమిత సదుపాయాలు అనే భావనను పూర్తిగా మార్చుతున్నారు. అత్యాధునిక చికిత్సలు, ఖచ్చితమైన నిర్ధారణ, రోగుల పట్ల మానవీయ దృక్పథంతో కార్పొరేట్ స్థాయిని మించిన వైద్య సేవలు అందిస్తూ పేద రోగులకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. ఉత్తమ వైద్యుడిగా అవార్డుఆసుపత్రి పర్యవేక్షకుడు డా. ఎస్.ఎస్.వి. రమణ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనం. మూడేళ్లుగా పేగుల్లో పెన్ను ఇరుక్కుని బాధపడుతున్న రోగిని, ప్రైవేట్ ఆసుపత్రులు చేతులెత్తేసిన కేసును, ప్రభుత్వ వైద్యశాలలోనే విజయవంతంగా చికిత్స చేసి కొత్త జీవితం అందించిన అంశంలో సూపర్డెంట్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఇటు వలె ఆయన..జాతీయ స్థాయి గుర్తింపు పొందారు...టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్‌కేర్ అవార్డును వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదేవ్ చేతుల మీదుగా అందుకున్నారు. డాక్టర్ నాగూర్ భాష సేవ, నైపుణ్యం, మానవీయతకు నిలువెత్తు నిదర్శనంనేటి తరం ప్రభుత్వ వైద్యులకు ఆయన ఆదర్శం



# శ్రీవికాస్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య జనవరి 26 ప్రభాతవార్త** ,గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని నెహ్రూనగర్ శ్రీవికాస్ పాఠశాలలో గణ తంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి., రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజా మాస్టారు, శ్రీవికాస్ డీన్ చదల వాడ శ్రీదేవిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛ స్వాతంత్ర్య ఫలాలు దక్కాయని అన్నారు. భవిషత్ తరాల విద్యార్థులందరూ అందరూ దేశాభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..



# ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి: ఏపీ రైతు సంఘం

**పెదనందిపాడు జనవరి 27 (ప్రభాతవార్త)** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా జనవరి 29 నుండి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు గుంటూరులో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు పిలుపునిచ్చారు పెదనందిపాడు మండల గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం చేపట్టాక 15 సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేకి విధానాలను తీసుకువచ్చిందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులను మోసం చేస్తుందని ఆయన అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారా దత్తం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేసిందన్నారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని, రైతులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు గుంటూరులో జరిగే సెమినార్లో రైతాంగ సమస్యలపై చర్చించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేసేందుకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంఘం పెదనందిపాడు మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రామిక రంగాన్ని ప్రైవేటు పరం చేసే మోడీ విధానాలను సామాన్య ప్రజానీకంతో పాటు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, నల్లమడ వాగు ఆధునికరణ పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గుంటూరులో జరుగు సమావేశాలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, రైతు సంఘం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, కాపు వెంకట సుబ్బారావు, దేవరకొండ శ్రీనివాసరావు, అన్నలదాసు ఆశీర్వాదం, షేక్ షమీ, మర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రిటైల్ శిక్షణ పొందేందుకు పెరుగుతున్న ఆసక్తి

**విజయవాడ, జనవరి 27, ప్రభాతవార్త :** యువ భారతీయులు ప్రపంచ కార్పొరేట్ ఉద్యోగాలు, కొత్త కొత్త కార్యాలయ హోదాలను వెంబడించే కాలంలో, భారతదేశ రిటైల్ షాప్‌ఫ్లోర్‌లలో ఆశ్చర్యకరమైన కెరీర్ ఎంపిక మలుపు నిశ్శబ్దంగా విదేశీ అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు కూడా తాము చేయబోయే ఉద్యోగానికి సిద్ధంగా ఉండటానికి ఫ్రంట్‌లైన్ రిటైల్ శిక్షణను ఎంచుకుంటున్నారు. ఈ మార్పు శామ్‌సంగ్ దోస్త్ సేల్స్ ప్రోగ్రామ్‌లో కనిపిస్తుంది. ఇది యువ నిపుణులు మొదటి నుండి వ్యాపారాన్ని నేర్చుకోవడానికి ఒక నిర్మాణాత్మక మార్గంగా క్రమంగా అభివృద్ధి చెందింది. 2026 బృందం ఆ మార్పును స్పష్టంగా ప్రతిబింబి స్తుంది. ఇందులో పాల్గొనేవారు కస్టమర్ నిర్వహణ, ఉత్పత్తి అవగాహన, కమ్యూని కేషన్, రిటైల్ కార్యకలాపాల ప్రాథమికాలను నేర్చుకుంటారు.

# బిటెక్‌లో స్పేస్ టెక్నాలజీ కోర్సు : వీసి గంగాధరరావు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి27, (ప్రభాతవార్త):** ఏఎన్‌యులో 2026 విద్యా సంవత్సరం నుంచి బి.టెక్ కోర్సులో స్పేస్ టెక్నాలజీ కోర్సును ప్రారంభిస్తున్నట్లు వీసి ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు. ఉన్నత విద్యా సంస్థలు, ఐఐటిలు, ఎన్ఐటిలు, కార్పొరేట్ విద్యా సంస్థల్లోనే ఈ కోర్సు అందుబాటులో ఉంది. అలాగే అభివృద్ధి చెందిన దేశాలు ఈ కోర్సును అందిస్తున్నాయి. యూజిసి అనుమతితో నడిచే రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీగా ఉన్న ఏఎన్‌యులో ఈ కోర్సు ప్రారంభిస్తే ఈ ప్రాంత విద్యార్థులు ఆరంగంలో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత శిఖరాల వైపు నడుస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తే యుద్ధాలన్నీ స్పేస్ కోసం జరిగే అవకాశాలున్నాయన్నారు. స్పేస్ రంగంలో విస్తృత అవకాశాలుంటాయన్నారు. విద్యార్థులను ఆరంగంలో నైపుణ్యం పెంచుకునే విధంగా కోర్సు రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ కోర్సు ఇతర విషయాలు త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం చాలా అవసరమని, కులమతాలకు అతీతంగా విద్యార్థులు ఎదగాలని పిలుపునిచ్చారు. నేడు అన్ని రంగాలలో మనదేశం విస్తృతంగా వృద్ధి చెందుతుందన్నారు. గణతంత్ర రాజ్యంగా రూపాంతరం చెందిన తరువాత భారతదేశం అంచెలంచెలుగా అభివృద్ధి సాధిస్తూ నేడు ప్రపంచంలో 4వ స్థానంలో ఉందన్నారు. రానున్న రోజుల్లో మూడవ స్థానంలో నిలవనుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం సాంకేతిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దానిని మన దేశం విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాలు వేగంగా నడుస్తున్నాయన్నారు. వాటిలో ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. మన దేశ భవిష్యత్ యువత అన్నారు. జెన్ జి ద్వారా మనం ప్రపంచాన్ని శాసించేశక్తిగా ఎదిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఆదేవిధంగా ఎన్ని సాంకేతికతలు వచ్చినా టీచర్‌ను రీప్లేస్ చేయలేవని పేర్కొన్నారు. విద్యార్థులు స్కిల్స్ ను పెంచుకుంటే రాణించవచ్చున్నారు. అలాగే విద్యపై ఫోకస్ చేయాలన్నారు. మార్పులు సహజమని, ప్రపంచం వేగంగా మారుతుందని మనలో మార్పు రాకపోతే మనమే నష్టపోతామని వీసి అన్నారు.

# 31నుంచి విజ్ఞాన్స్‌లో బాల మహోత్సవ్



**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమం విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కే26ను జనవరి 31నుంచి ఫిబ్రవరి 2 వరకు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కెవి క్రిష్ణకిషోర్ మంగళవారం తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ఈ బాల మహోత్సవ్‌కు సంబంధించిన పోస్టర్లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెవి క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ, చిన్నారులలో దాగి ఉన్న ప్రతిబను వెలికితీసి వారికి సరైన వేదిక కల్పించడమే ఈ బాల మహోత్సవ్ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యతోపాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరిచే అవకాశాన్ని ఈ వేడుక కల్పిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు డాన్స్, మ్యూజిక్ అండ్ డ్రామటిక్స్ రిజిస్ట్రేషన్ కోసం సూడెంట్ కోఆర్డినేటర్లు స్వాత్విక్-7382261632, బి.రోహిత్-779987416కు సంప్రదించాలన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రిజిస్ట్రేషన్ కోసం స్టూడెంట్ కోఆర్డినేటర్లు పి.వాసుదేవ్-9502516513, ఎస్.ప్రణతిరెడ్డి-7396596289లను సప్రందించాలన్నారు. లిటరేచర్, క్రియేటివ్ ఆర్ట్స్ అండ్ ఫ్యాషన్ పోటీలకు స్టూడెంట్ కోఆర్డినేటర్లు ఈ.లీలాధర్-9908911201, జి.సాయి పూజిత-7032169578లను సంప్రదించాలని కోరారు. విజ్ఞాన్ బాల మహోత్సవ్ చిన్నారులకు ఒక స్మరణీయ అనుభవంగా నిలుస్తుందన్నారు.

**50కి పైగా ఈవెంట్లు-క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక పోటీలు:** జనవరి 31నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్న బాల మహోత్సవ్‌లో జూనియర్స్ విభాగం(అండర్-14: 5వ తరగతి నుండి 7వ తరగత వరకు), సీనియర్స్ విభాగం(అండర్-17: 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు) విద్యార్థుల కోసం మొత్తం 50కిపైగా పోటీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, క్రీడా నైపుణ్యాలను, సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించుకునేందుకు విజ్ఞాన్ బాల మహోత్సవ్ ఒక అద్భుతమైన వేదికగా నిలుసు ఒదని ఇంచార్జి వైస్ చాన్సలర్ తెలిపారు. చిన్న వయసులోనే పోటీ వాతావరణానికి అలవాటు పడటం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించిన శ్రీ శివలింగేశ్వర భక్త బృందం

**తెనాలి టౌన్ జనవరి27(ప్రభాతవార్త):** పట్టణానికి చెందిన శ్రీశివలింగ భక్తబృంద సేవాసమితి మరో రెండు అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కారాలను జరిపారు. రైలుకింద పడి చనిపోయిన ఒడిశాకు చెందిన వ్యక్తికి శ్రీశివలింగ భక్తబృంద సేవాసమితి అంత్యక్రియలను



నిర్వహించారు. మృతుడి కుటుంబసభ్యులు వచ్చి ఆ వ్యక్తిని గుర్తించారు. మృతదేహాన్ని అంతదూరం తీసుకెళ్లలేమని, ఇక్కడే అంత్యక్రియలు చేయాలని వారు సూచించారు. దీనితో జీఆర్పీ పోలీసుల విజ్ఞప్తితో మంగళవారం ఆ మతదేహాన్ని తెనాలి జిల్లా వైద్యశాల నుంచి బుర్రిపాలెంరోడ్డులోని మహాప్రస్థానంకు తరలించారు. వారు కోరిన సాంప్రదాయ పద్ధతిలో దహనం చేశారు. తదుపరి అస్థికలను కాశీలోని గంగానదిలో నిమజ్జనం చేస్తామని సేవాసమితి అధ్యక్షుడు కుర్రా శ్రీను తెలిపారు. అదేవిధంగా చింతలపూడి గ్రామానికి చెందిన వయోవృద్ధురాలిని భౌతికకాయానికి కూడా బంధువలు విజ్ఞప్తి మేరకు అంత్యక్రియలు చేశారు. కార్యక్రమంలో కుర్రా శ్రీనుతోపాటు మల్లెల వాసు, ఎస్ రాంబాబు, పోతురాజు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ కమీషనర్

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 27(ప్రభాతవార్త):** పురపాలకసంఘ పరిధిలో, పారిశుధ్యం విషయంలో, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,పట్టణ మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు సూచించారు. మంగళవారం పట్టణంలోని చినరావూరుతోట, రామలింగేశ్వరపేట, గురవయ్య కాలనీ,రైస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.



ఆయా ప్రాంతాల్లో కాలువలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.కాలువల్లో కూడిక ఎప్పటికప్పుడు తొలగించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. 11వ వార్డులో జరుగుతున్న చెత్త సేకరణ పరిశీలించి , తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని కార్మికులకు తెలిపారు. పూలే కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి డివైడర్ ను శుభ్రం చేయించారు రామలింగేశ్వరపేట చినరావూరు ఆ ప్రాంతాల్లో జరుగుతున్న హోం కంపోస్ట్ పరిశీలించి నగర దీపికలకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు వీధులను శుభ్రం చేయించాలని,ఇండ్ల నుండి సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు కంపోస్టుకు తరలించాలని సిబ్బందిని సూచించారు.పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అలసత్వం వహిస్తే ఊరుకునేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. సచివాలయ శానిటరీ సెక్రటరీలు శాలరీ మేస్త్రీలు నగర దీపికలు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు సీనియర్ పాత్రికేయులు వంగుటూరి కోటేశ్వరరావు ఆకస్మిక మృతి

**తెనాలి టౌన్ జనవరి27(ప్రభాతవార్త):** ప్రముఖ గ్రామీణ వైద్యులు, సీనియర్ పాత్రికేయులు ఉంగుటూరు కోటేశ్వరరావు సోమవారము ఉదయం అనారోగ్య కారణంగా మృతి చెందారు.నాలుగు దశాబ్దాలుగా వల్లభాపురం గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా ప్రజలకు సేవ చేస్తూ, గ్రామీణ లకు తలలో నాలుకల మెలుగుతూ వారికి వైద్య పరంగా ఎటువంటి అవసరం వచ్చిన ముందుండి వృద్ధులు పేదలకు అంకితభావంతో అనారోగ్య బాధితులకు వైద్య సేవలు అందిస్తూ వృత్తిలో అంకితభావంతో



పేదల డాక్టరుగా పేరు తెచ్చుకున్న ఉంగుటూరు కోటేశ్వరరావు గత పాతిక సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో కూడా తన సేవలను కొనసాగిస్తూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ తెనాలి డివిజన్, అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా సేవలందించారు. డాక్టర్ ఉంగుటూరు కోటేశ్వరరావు మరణం పట్ల ఆర్ఎంపి పిఎంపి జిల్లా అసోసియేషన్ మరియు తెనాలి డివిజన్ నాయకులు, నారాయణం వేణుగోపాల్,కె. పుల్లారావు ,జి.రంగారావు,జి. కోటేశ్వరరావు, భాస్కర్,ఎం. దుర్గాప్రసాద్,పలువురు అసోసియేషన్ వైద్యులు ఇంకా పాత్రికేయ మిత్రులు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు.

## పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

**వట్టిచెరుకూరు, జనవరి 27, ప్రభాతవార్త :** పాడి రైతులు తమ పశువులను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవాలని వట్టిచెరుకూరు పశు వైద్యాధికారి డాక్టర్ కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. మండలంలోని శివారు గ్రామం కోవెలమూడిలో మంగళవారం పశు సమర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి కోటేశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీ నుంచి ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 29వ తేదీ వరకు మండలంలోని 17 గ్రామాల్లో ఉచిత పశు



ఆరోగ్య శిబిరాలు జరుగుతాయని చెప్పారు. ఈ శిబిరాల ద్వారా రైతులకు పశువుల ఆరోగ్యం, వ్యాధుల నివారణ, చికిత్సలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. 15 గేదెలు, 19దూడలు, 25 గొర్రెలకు నత్తల నివారణ మందు 17 పశువులకు గర్భకోశా నివారణ చికిత్సలు ఈ శిబిరం ద్వారా అందించామని తెలియజేశారు. కార్యక్రమంలో జేవివో ఝాన్సీరాణి, ఏహెచ్‌ఏలు హేమలత, సతీష్, ఎల్ఎస్ఏ పాల్ ప్రసాద్, ఓఎస్ పెదబాబు, 23మంది పశు యజమానులు, తదితర పాల్గొన్నారు.

## అమరావతి మెడలో పద్మాలహారం

### ఏపి నాటక అకాడమీ డైరెక్టర్ రత్నాకర శాస్త్రీ

**తెనాలి మున్సిపాలిటీ జనవరి 27(ప్రభాతవార్త):** విజనరీ లీడర్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సార్థ్యంలో,సనాతన ధర్మ రధసారధి,జనసేనాని రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచనలతో,దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంటూ, పారిశ్రామిక వేత్తల చూపు అమరావతి వైపు చూసేవిధంగా ముందుకు సాగుతున్న,మన తెలుగు వారు గర్వించే విధంగా,పద్మ అవార్డులు మన రాష్ట్రానికి ఐదు అవార్డ్స్ రావటం పట్ల ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ మాగంటి రత్నాకర శాస్త్రీ పకటనలో హర్షం వ్యక్తం చేశారు.ప్రముఖ కాన్సర్ వైద్య నిపుణులు,డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి 2026 సంవత్సరానికి పద్మభూషణ్ పురస్కారం రావటం ఆంధ్రప్రదేశ్ కి గర్వకారణం అని అన్నారు.క్యాన్సర్ చికిత్సలో ఆయన చేసిన విప్లవాత్మక సేవలు ఎందరో పరిశోధకులకు స్ఫూర్తిగా నిముస్తుందన్నారు. బ్రాకీథెరపీ అనే క్యాన్సర్ చికిత్సా విధానంలో నిష్ణాతులైన ఆయన, అమెరికాలో స్థిరపడి ఉన్నప్పటికీ, తెలుగు రాష్ట్రాలకు చెందిన వైద్య సేవలు అందిస్తూ, బసవతారకం మెమోరియల్ కాన్సర్ హాస్పిటల్ కి ఆయన చేసిన సేవలు సేవా మార్గం లో పయనించే డాక్టర్స్ కి స్ఫూర్తి అని అన్నారు.డాక్టర్ యలవర్తి నాయుడమ్మ అవార్డు, స్వీకరించిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడి మేన కోడలు, ప్రముఖ ఉపాధ్యాయురాలు శ్రీమతి గోర్తి రాజేశ్వరి మన తెనాలి వారు అవటం మనందరం సంతోషించాల్సిన విషయంగా శాస్త్రీ పేర్కొన్నారు.అదే విధంగా తెలుగు సినీ రంగానికి చెందిన సీనియర్ నటులుగద్దె బాబు రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్ లకు పద్మశ్రీ వరించటం తెలుగు సినీ రంగ ఖ్యాతి మరొక్కసారి



విశ్వావ్యాప్తం అయిందని అన్నారు. సంగీత రంగానికి చెంది, అన్నమయ్య కీర్తనలు విశ్వావ్యాప్తం చేసిన కీర్తి శేషులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గారికి పద్మశ్రీ రావటం, సంగీత ప్రియులకు మాటల్లో చెప్పలేని ఆనందం అని శాస్త్రీ అన్నారు.కళలకు సాహితీ వేత్తలకు, వేద పండితులకు, నిలయమైన మన తెనాలి, ప్రముఖ సాహితీ వేత్త, యాజుర్వేద పండితులుబ్రహ్మశ్రీ వెంపటి కుటుంబ శాస్త్రీకి పద్మశ్రీ రావటం, హర్షనీయం అని మాగంటి శాస్త్రీ అన్నారు.

## రిజర్వేషన్ తో అభివృద్ధి చెందాలి : మంద కృష్ణ

**తెనాలి టౌన్ జనవరి27(ప్రభాతవార్త):** రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం తెనాలి పట్టణంలో గుర్రం జాషువా విజ్ఞాన సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ నాయకులు,పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభకు ఏపీ జెన్కో మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పినపాటి కిరణ్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగచే నూతన సంవత్సర సామాజిక సంక్షేమ సంఘం డైరీ2026 ను ఆయన



ఆవిష్కరింపజేశారు. అనంతరం ముఖ్యఅతిథి మందకృష్ణ మాట్లాడుతూ, వర్గీకరణ ద్వారా ఉద్యోగం ఉపాధి పొందిన వారు సామాజిక బాధ్యతగా,తమ వంతుగా,కనీసం ఒక పేద విద్యార్థికి చదువు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా సూచించారు వర్గీకరణ అనంతరం రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం కేంద్రప్రభుత్వంచే పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం ఉద్యోగులు,మంద కృష్ణ మాదిగను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి బిక్షాలు,కె.శ్రీనివాసరావు,కె. సాల్మన్,జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మణ్ కుమార్,జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉప్పులూరి శరత్ బాబు,ఎంఈఎఫ్ జిల్లా సలహాదారు పినపాటి రవికుమార్,తాళ్లూరి మోషే, డాక్టర్ రూప్ ప్రకాష్,ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రావూరి ప్రభావతి, ఎన్టీఆర్ జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ ఆఫీసర్ ఆనంద్ కీర్తి మరియు జెన్ కో ఉద్యోగులు రామారావు,విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కొండపాటూరు,బీకేపాలెం గ్రామాల్లో పొలంపిలస్తుంది

**కాకుమాను జనవరి 27(ప్రభాతవార్త ):** మండల పరిధి కొండపాటురు మరియు బీకేపాలెం గ్రామాల్లో పొలంపిలస్తుంది కార్యక్రమం నిర్వహించిన్నట్లు మండల వ్యవసాయాధికారి వి. సుధాకర్ మంగళవారం తెలిపారు .సుధాకర్ మాట్లాడుతూ రబీ 2025 సీజన్లో ఈ పంట నమోదు చేయటం జరుగుతుంది. కనుక



రైతులందరు సమీప రైతు సేవ కేంద్రం లో పాస్ బుక్ కాపీ మరియు ఆధార్ నెంబర్ తీసుకువచ్చి గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి పంట నమోదు చేసుకోవాలిని వ్యవసాయ అధికారి తెలియజేసినారు. మొక్కజొన్న లో ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేయటం జరిగినది. మొక్కజొన్న లో శనగపచ్చపురుగు నివారణకు ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలను పొలం లో అక్కడక్కడ అమర్చాలి. మరియు వేప నూనె 10,000 పి పి ఎమ్ 500 మి. లీ ఒక ఎకరానికి పిచికారీ చేయాలి అని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వ్యవస్యాశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వెల్లలూరుకు చెందిన గోపికు ఉత్తమ అవార్డు

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన పెరవలి గోపిచంద్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. పెరవలి గోపిచంద్ గుంటూరు మార్క్‌ఫెడ్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా సేవలందిస్తున్నారు. ఈయన సేవలను గుర్తించిన ప్రభుత్వాధికారులు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇక్కుర్తి సాంబశివరావు, గణిపిశెట్టి రామకృష్ణ, గూడపాటి కాళేశ్వరరావు, పలువురు గ్రామస్తులు అభినందించారు.



## స్పేస్ టెక్నాలజీ సమ్మిట్ లో ఎస్ఆర్ఎం వర్సిటీకి ద్వితీయ బహుమతి

**మంగళగిరి, జనవరి 27, ప్రభాతవార్త:** వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఏపీ స్పేస్ టెక్నాలజీ సమ్మిట్ 2026 లో ఏపీ ఎస్ ఆర్ ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి లభించింది. విజ్ఞాన్స్ ఫౌండేషన్ ఫర్ స్పేస్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మిట్ కు పలు యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల నుంచి



విద్యార్థులు హాజరై వివిధ ప్రాజెక్టులపై పోస్టర్ ప్రజెంటేషన్లు అందించారు. ఎస్.ఆర్.ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థులు సుమయ, నిత్య లు ప్రజెంట్ చేసిన రాపిడ్ సర్ఫేస్ వాటర్ క్వాలిటీ అసెస్మెంట్ పోస్టర్ కు రెండో బహుమతి లభించింది. ఈనెల 25న విజ్ఞాన్ యూనివర్సిటీలో జరిగిన సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్ ఏఐఎంఎస్ సి ఎస్ డైరెక్టర్ డాక్టర్ వెంకట రామన్, అనంత్ టెక్నాలజీస్ సి ఎం డి మరియు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్ టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి శేషగిరిరావు చేతుల మీదుగా ఈ విద్యార్థులు బహుమతిని అందుకున్నారు. నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు, అందజేసినట్లు ఎస్.ఆర్.ఎం వర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ హరీష్, డాక్టర్ ప్రణవ్ లు తెలిపారు విజేత లైన విద్యార్థినులు సుమయ, నిత్య లను ఎస్ఆర్ఎం ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ అభినందించారు.

## ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

### -వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్



**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి రైతు తప్పని సరిగా తాము వేసిన పంటకు సంబంధించి పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్ కోరారు. మండల పరిధిలోని చింతల పూడి, కసుకర్రు గ్రామాల్లో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పంట నమోదు సిబ్బంది ముందుగా రైతులకు వివరాలను వెల్లడించి మీ వంతు వచ్చినప్పుడు పంట నమోదుకు వస్తారని, వారికి సహకరించి పంట నమోదు చేయించుకోవాలన్నారు. మొక్కజొన్న పైరులో రెండవ ధపా ఎరువుల వినియోగం గురించి వివరించారు. అపరాల పైరులో తెల్లదోమ నివారణకు తప్పనిసరిగా ప్రతి పిచికారిలో ఎసిటామిప్రిడ్ ఎకరాకు60గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఎఎ పి.దుర్గమ్మ, హార్టికల్చర్ ఎఈవో శ్రేయ మానవి, ఎంపీఈవో సింహాద్రి రమేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

## అంబటివి బురదజల్లే రాజకీయాలు

### -నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడు పఠాన్ పిరోజ్‌ఖాన్

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణవి అన్నీ బురదజల్లే రాజకీయాలేనని టిడిపి నియోజకవర్గ మైనార్టీసెల్ అధ్యక్షుడు పఠాన్ పిరోజ్‌ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అంబటి మురళీకృష్ణ కలలోనైనా, ఇలలోనైనా అసత్యాలే ప్రచారం చేసి పబ్బం గడుపుకొంటారన్నారు. గుంటూరులో జరిగిన ప్రతి విషయాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళపై నెట్టడం అంబటి దివాళాకోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. మైనార్టీల సంక్షేమంపై అంబటి మురళీకృష్ణ ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. అసత్యపు పునాదులపై బురదజల్లే విధంగా రాజకీయాలను అంబటి మార్చుకున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు గతంలో ఎన్నడూ లేనివిధంగా 33వేల ఓట్ల తేడాతో ఓడించినప్పటికీ అంబటికి బుద్ధి రాక పోవడం విచారకమన్నారు. ముస్లీంలకు మొదటి నుంచి అండగా ఉన్నది ధూళిపాళ్ళ కుటుంబమేనని ఈ ప్రాంత ముస్లీంలం దరూ విశ్వసిస్తారన్నారు. గుంటూరు ప్రాంతం లోని వక్ఫ్‌కు సంబంధించిన భూముల అంశాన్ని కూడా పొన్నూరుకు లాగి, దానిపై ఎమ్మెల్యే ధూళిపాళ్ళను తప్పుపట్టడమే పనిగా పెట్టుకున్న అంబటి మురళీకృష్ణ ఇకనైనా ఇలాంటి చౌకబారు అసత్యాలను మానుకోకపోతే కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని ఫిరోజ్‌ఖాన హెచ్చరించారు.



## అరటి సాగు రైతులు మంచి మొక్కలను ఎంచుకోవాలి

### -శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ కుటుంబరెడ్డి

**కొల్లిపర,జనవరి 27 ప్రభాతవార్త:** అరటి సాగు చేసే రైతులు మంచి మొక్కలను ఎంచుకోవాలని శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి అన్నారు.మంగళవారం మండల



కేంద్రం కొల్లిపరలో శ్రేష్ఠ రైతు ఉత్పత్తిదారుల సంస్థ చైర్మన్ కుటుంబరెడ్డి,విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు రైతులకు అరటి సాగులో యాజమాన్యపద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించి అరటి సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.ఈ సందర్భంగా కుటుంబరెడ్డి మాట్లాడుతూ అరటిసాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడుతూ అరటి గెలలకు ప్లాస్టిక్ కవర్ తొడగటం వలన కాయ మంచి రంగు రావటంతో పాటు మంచి నాణ్యతగా ఉండి మార్కెట్‌లో మంచి ధర పలుకుందన్నారు. కార్యక్రమంలో విహెచ్ఏలు రవితేజ,మాధవి,శ్రేష్ఠ డైరెక్టర్లు ఉయ్యూరు సాంబిరెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరు నాగిరెడ్డి,రైతులు కళ్ళం వీరారెడ్డి, బొంతు గోపాలరెడ్డి,భీమవరపు శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచుకురిసే సమయంలో ఎరువులను వేయరాదు

### -మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

**కొల్లిపర,జనవరి 27 ప్రభాతవార్త:** మంచుకురిసే సమయంలో ఎరువులను వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని పిడపర్రు,పిడపర్తిపాలెంలో వ్యవసాయాధికారులు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు జొన్నలో వచ్చే తెగుళ్ళ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.జొన్నలో అక్కడక్కడ మొవ్వ పురుగు కనిపిస్తుందని దీని నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3 కేజీల గుళికలను వాడాలన్నారు .కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి.సోనియా,వీఏఏ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు ఉద్యోగుల పనిదినాలు ఐదుగా చేయాలి

### -బ్యాంకు ఉద్యోగుల సమ్మె సంపూర్ణం

**పొన్నూరు, జనవరి 27,ప్రభాతవార్త:** యునైటెడ్ ఫోరం బ్యాంక్ యూనియన్ పిలుపు మేరకు దేశవ్యాప్త బ్యాంకుల యూనియన్లు చేపట్టిన సమ్మె



పొన్నూరులో సంపూర్ణమైంది. అన్ని బ్యాంకుల యూనియన్లు, అసోసియేషన్ కామ్రేడ్లు ఇచ్చిన పిలుపు మేరకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొని పూర్తి సమ్మె చేపట్టారు. దీంతో అన్ని బ్యాంకులు మూత పడ్డాయి. బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ కామ్రేడ్ డి.అనీల్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల పనిదినాలను ఐదుగా చేయాలన్నారు. బ్యాంకు ఉద్యోగులు ఎంతో ఒత్తిడితో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. పని గంటలు రోజుకు 8అని చెప్పినప్పటికీ, బ్యాంకు సమయం దాటిన తర్వాత కూడా బ్యాంకులో అనేక లావాదేవీలకు సంబంధం చిన పని ఉంటుందన్నారు. వారంలో ఐదు రోజులు పనిచేసే విధంగా ఉత్తర్వులను ప్రభుత్వం అమలు చేస్తూ జీవోను ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్యాంకు విధులను బహిష్కరించి బ్యాంకుల ముందు సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్లు శివప్రసాద్, శివకృష్ణ, గోవిందరాజు, మూర్తి, అశోక్, రాధా, నరసింహారావు, రఫాస్ తదితరులు నాయకత్వం వహించారు.

## మధ్యాహ్న భోజనం పట్ల అజాగ్రత్త వహిస్తే చర్యలు

### -ఎంఈవో ఝాన్సిలత

**కొల్లిపర,జనవరి 27 ప్రభాతవార్త:** మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు అజాగ్రత్త వహిస్తే వారిపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఎంఈవో ఝాన్సిలత హెచ్చరించారు.మంగళవారం మండల



పరిధిలోని తూములూరు,కొల్లిపర ప్రాధమిక పాఠశాలలను ఎంఈవో తనిఖీ చేసి హాజరు పట్టీని పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు జరుగుతుందా అని ఆరా తీసారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ మధ్యాహ్న భోజన పథకం పట్ల తగిన శ్రద్ద తీసుకోవాలన్నారు.విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించాలన్నారు.

## పిటిఎల్‌పియు రాష్ట్ర అధ్యక్షులు కె బాబ్జికు గురు రత్న అవార్డు

**గుంటూరు విద్య జనవరి 27 ప్రభాతవార్త**

ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల స్థాయిలో ప్రతిష్టాత్మకైన 2026 గురు రత్న అవార్డుకు ప్రవేటు టీచర్స్ లెక్చరర్స్ ప్రొఫెసర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గుంటూరు హర్ష ఐఐటి మెడికల్ అకాడమీప్రిన్సిపల్ కేబాబ్జి (కఫీ) ఎంపిక య్యారు.విద్యారంగంలో, క్రీడ రంగంలోనూ అదేవిధంగా టీచింగ్ కమ్యూనిటీ ప్రాబ్లమ్స్ లోనూ ముఖ్యంగా ఇంటర్మీడియట్ వ్యవస్థలో గత 24




సంవత్సరాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న కే బాబ్జి అపారమైన విద్యా సేవలను గుర్తించి చెన్నైలోని డాక్టర్ రి.రామచంద్రన్, అమిట్ యూనివర్సిటీ వారు గురురత్న అవార్డును ఎంపిక చేసినది. ఈనెల 25వ తేదీన చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు గురురత్న అవార్డు, మెమొంటో మరియు నగదు బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా అప్పుస్మా స్టేట్ ప్రెసిడెంట్ కొలసాని తులసి విష్ణు ప్రసాద్ , అప్సా డెమొక్రటిక్ స్టేట్ ప్రెసిడెంట్ జి మోహన్ రావు , హర్ష ఐఐటి మెడికల్ అకాడమీ గుంటూరు మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి , లెక్చరర్స్ మరియు స్టూడెంట్స్ తదితరులు కే బాబ్జిని అభినందించారు.

